# మెల్లకంటి పిల్ల

**దిగుమర్తి రామారావు**

వెంకట్రామయ్య గారింట్లో కుమార్తె వివాహం బాగా జరిగింది. ప్రొద్దున్న కళ్యాణముహూర్తం శోభాయమానంగా ముగిసింది; సాయంకాలం ఆహూతులకు తేనీటివిందు కూడా సవ్యంగా పూర్తిఅయినట్లే. ఏడుగంటలు దాటింది. గానసభ మటుకూ ఇంకా సాగుతూంది.

మెర్క్యురీ దీపాలతో కాంతివంతంగా అలంకరించబడిన పందిట్లో తివాసీలమీదనూ, పందిరి నానుకు నేవున్న విశాలమైన వరండాలపై పరచిన చాపలమీదనూ కూర్చొని పెళ్ళివారూ, ఊళ్ళోని ఆహూతులూ, అంతా కలసి రెండు మూడు వందలమంది పాటకచేరీ ఆనందిస్తున్నారు.

స్త్రీలలో పక్కనూ, పురుషులలో పక్కనూ కూర్చున్నా, ఉభయ పెళ్ళివాళ్ళ తాలూకు సన్నిహితవర్గంలోని యువతీ యువకులు కొంతమంది మటుకూ ఒకచోట కలిసే కూర్చున్నారు. అందులో బి. ఏ. ఆనర్సు చదువుతూన్న ఇందిర, ఆఖరు సంవత్సరం మెడికల్ చదువుతున్న రమణారావు, ఈ మధ్యే ఎమ్. ఏ. లా కూడా పేసయి మొన్ననే లాయరు ఎప్రెంటిస్ గా చేరిన ప్రసాదరావూ, రెండు మాసాల క్రితమే ఇంజనీరింగు కోర్సు అమెరికాలో పూర్తిచేసి వచ్చిన మూర్తీ, గత సంవత్సరమే బి. ఏ. పేసయి, ఆ వెనుకనే వివాహ పరీక్షలో కూడా కృతార్థురాలైన మూర్తి చెల్లెలు కమలా, ఆదాయపన్ను శాఖలో ఉద్యోగస్థుడైన కమల భర్త, గోపాలరావూ కూడా వున్నారు. వీరంతా ఆడపెళ్ళివారి తరపునైతే నేం, వియ్యాలవారి తరపునైతే నేం వచ్చిన సమీప వర్గంలోని వారే. కమలా గోపాలరావులు తప్ప మిగతా వారంతా అవివాహితులే.

ఈ యువబృందంలోనివాడే అయినా సీతాపతిరావు మటుకూ అప్పుడక్కడ లేడు. ఇంతసేపటివరకూ అందర్నీ కనుక్కుంటూ, ఫలహారాలందిస్తూ చురుగా తోడ్పడ్డాడు. ఇప్పుడే, ముఖం తుడుచుకొని మరో చేతిరుమాలు తీసుకొనివద్దామని మేడమీద గదిలోకి వెళ్ళాడు. అతనివీ, మరికొంతమంది పెళ్ళికివచ్చిన బంధువులవీ సామాను ఆ గదిలోనే వున్నాయి. ఆ గది నానుకొనివున్న హాల్లోనే వాళ్ళకి పడక ఏర్పాటుకూడాను.

అంతా, పాటకచేరీ సందడిలోనో, యితరత్రా హడావిడిలోనో వుండడాన్ని, మేడమీద ఎట్టి అలికిడీ లేదు. సీతాపతిరావు ముఖానికి కాస్త పౌడరద్దుకొని, తల దువ్వుకొని, కొత్తమడత రుమాలులో లవెండరు వేస్తూ, మేడవరండాలో పుస్తకం పట్టుకు కూర్చున్న అమ్మాయిని చటాలున చూచి ఆశ్చర్యపడ్డాడు. తాను విందులో ఫలహారాలందిస్తున్నప్పుడు, పేట్లలో ఫలహారాలూ, కప్పుల్లో పానీయాలూ సద్దుతూ ఈ అమ్మాయికూడా చనువుగా పాల్గొంటూ సాయపడింది. దగ్గిర చుట్టరికమే అని అతనికి తటేంది, కాని ఫలానా అని గుర్తుమాత్రం తెలియలేదు.

ఆ అమ్మాయికి కన్ను కొంచెం మెల్ల. వెళ్ళిపోబోతూ, ఒక్కరే కూర్చుందేమా అని, వరండా వేపువచ్చి, "పాటకచేరీకి వెళ్ళలేదేం?" అన్నాడు.

"ఆఁ. ఏమీ లేదు; పాట యిక్కడికి బాగానే వినిపిస్తూంది" అంది, తల వంచుకొని పేజీలు తిరగవేస్తూ.

ఆ అమ్మాయి చేతిలోని పుస్తకం తను చదువుతూ వరండాలోవుంచిన రీడర్సుడైజెస్టులా వుంది. ఆమె పేజీలు తిరగవేస్తూ బొమ్మలు చూస్తూందనుకొని, సీతాపతిరావు "అందులో బొమ్మలట్టేవుండవు; మంచివి చూడాలంటే యిది బాగుంటుంది" అంటూ వెళ్లి తన పెట్టెలోంచి చక్కని చిత్రములుగల మేగజైను ఒకటితీసి ఆమె కుర్చీదగిరవున్న బల్లమీద పెట్టాడు.

అప్పుడే హడావుడిగా రమణారావు ప్రవేశిస్తూ, "ఇక్కడా వున్నావు, సీతాపతీ! ఎక్కడ మాయం అయిపోయావా అని నీకోసం ఇందిరా, అంతా చూస్తున్నాం. పెళ్లి మర్యాదల బాధ్యతంతా నీమీదే వేసుకున్నట్టుంది! ఫలహారాల సరఫరాలోనే యింతసేపూ వుండిపోయావు. అసలు నువ్వు ఫలహారం చేశావా మరిచేపోయావా? పద పద; యింత టీ అయినా పుచ్చుకుందువుగాని! పాటకచేరీ మంచి రక్తి కడుతూంది; రా త్వరగా" అన్నాడు.

"నేనూ అటే వస్తున్నాను; నువ్వు వచ్చావు; పద" అంటూ సీతాపతిరావు లేచి వెళ్లాడు......

ఆ రెండో రోజుకు హడావుడి తగ్గినా, పెళ్లివారిల్లు యింకా సందడిగానే వుంది. ఒక్క రోజు వివాహమే కాని, వేడుకలకూ, లాంఛనంగా జరుపుకునే సరదాలకూ మరొక్కదినం వుండమని కోరడంవల్ల, సమీప బంధువులవడాన్ని, పై చెప్పిన యువబృందం కూడా వుండిపోయారు.

సీతాపతిరావు ప్రొద్దున్న స్నానంచేసి వచ్చి తల దువ్వుకుంటూండగా, "స్నానానికి వెళ్ళినట్లుంది; అంతా కాఫీలు పుచ్చేసుకున్నారు" అంటూ, నిన్న చూచిన అమ్మాయి యిడ్లీల ప్లేటూ, కాఫీ గ్లాసూ బల్లమీద వుంచింది. సీతాపతిరావు కొంచెం విస్మయంతో, "నేనే అక్కడికి వద్దునే; శ్రమతీసుకొని యిక్కడికి తేవడం ఎందుకూ?" అని నవ్వుతూ అమ్మాయి వేపు తిరిగాడు. అప్పుడే ప్రవేశించిన కాంతమ్మత్తయ్య, మేనత్తకాదుగాని వరసకి అత్త, "ఏమిరా సీతాపతీ, స్నానానికి వెళ్ళావా? పుచ్చుకో కాఫీ చల్లారిపోతుంది. సుశీల చెప్పింది; నిన్నల్లా ఒక్క ఘడియేనా కూర్చోకుండా అంతమందినీ కనుక్కుంటూ బాగా సాయపడ్డావుట" అంది. సీతాపతిరావు ఒక్కక్షణం తుళుక్కు పడ్డట్టయాడు. కాంతమ్మత్తయ్య కూతురు సుశీలా ఈ అమ్మాయి అనుకొని ఆశ్చర్యంగా చూచాడు. వెంటనే సిగ్గు పడ్డాను కూడాను, యింతవరకూ సరిగ్గా గుర్తు పటలేనందుకు. సుశీలనుచూచి చాలా ఏళ్ళే అయింది; కాని పోల్చుకోలేకపోవడం, అసలామె ఎవరో తెలుసుకోడానికి, ఎంత పెళ్ళి హడావిడైనా, ప్రయత్నించకపోవడం పొరపాటనిపించింది. సుశీల మటుకూ తనని గుర్తుపట్టినట్టే వుంది; అందుచేతనే ఆమె మొహమాటపడకుండా అతనితో మసిలింది. తన కంగారు మరుగుపుచ్చడానికి ఏదో మాట్లాడాలని, "నువ్వు కాఫీ పుచ్చుకున్నావా, సుశీలా?" అన్నాడు.

"ఆఁ. అంతమందీ పుచ్చుకున్నారు;

నువ్వొక్కడివే తరవాయి" అంది కాంతమ్మ.

సీతాపతి ఫలహారం చేస్తూంటే కాంతమ్మత్తయ్య ఏవో సంగతులు చెబుతూ, "తెలుసుకదూ, సుశీల యింటరు పేసయింది; బి. ఏ. కి కూడా ఈ ఏడు ప్రైవేటుగా వెడతానంటూంది," అంది. సీతాపతిరావుకు చాలా ఆశ్చర్యం కలిగింది; మనస్సెందుకో చివుక్కుమంది. ఇందులో ఆశ్చర్యపడవలసిన విషయం నిజంగా లేదు. ఈ కాలపు అమ్మాయిలు, తన బంధుస్నేహవర్గంలోనే, ఎంతమంది కాలేజీ చదువులు చదవడంలేదు? అయితే తనకు మటుకు ఎందుచేతనో ఆ అమ్మాయి యింటరు వరకూ చదివి వుంటుందని తట్టలేదు. ఇంగ్లీషు పుస్తకమో, మేగజైనో పేజీలు తిరగవేస్తూంటే, నిన్న "బొమ్మలు చూస్తున్నావా?" అని అడిగాడు కూడాను! పొరపాటే జరిగింది. సీతాపతిరావు చాలా సిగ్గుపడ్డాడు. మాటాడ సాగాడే కాని మనసు కలవరపడుతూనే వుంది. అతను కాఫీ పుచ్చుకున్నాక గ్లాసూ, పళ్ళెం తీసుకొని సుశీలా, కాంతిమ్మత్తయ్యా వెళ్ళిపోయారు.

సాధారణంగా జరిగేటటువంటి ఈ చిన్న సంఘటన సీతాపతిరావును కలత పెట్టసాగింది. మూర్తి, ప్రసాదరావూ హాల్లోనే గడ్డాలు గీసుకుంటున్నారు. ఇందిరా, కమలా, మరో అమ్మాయీ ఓ పక్క కూర్చొని తలదువ్వుకుంటున్నారు. అక్కడున్న వారంతా యించుమించు యీడుజోడువారే; హాస్యాలాడుకుంటూ సరదాగా మాట్లాడుకుంటున్నారు; కాని, వారితో చేరి కాలక్షేపం చెయ్యడానికి సీతాపతిరావు కప్పుడంత మనస్కరించలేదు. దినపత్రిక చదువుకో సాగేడు.

భోజనాలయాక తోడివాళ్ళంతా హాల్లో పేకాట వేశారు. మడతచుట్టిన పరుపునానుకొని పుస్తకంఏదో చదువుకుంటున్న సీతాపతిరావును పేకాటకు లెమ్మని ప్రసాదరావూ, మూర్తి, యిందిరా, అంతా హెచ్చరించారు. రమణారావు నవ్వుతూ, "ఎంత పిహెచ్. డీ వవబోతూంటే మాత్రం పెళ్ళిళ్లోనూ, పేకాట దగిరకూడా పుస్తకం పట్టుకుని కూర్చోవాలేమిటిరా సీతాపతీ!" అని హాస్యం చేశాడు. ఆమాటలు వింటున్న గోపాలరావు, "ఆఁ. నువ్వుమటుకూ పెళ్ళిపందిట్లో సెత్ స్కోప్ మెళ్ళో వేసుకొని కూచోలేదూ?" అన్నాడు రమణారావునుద్దేశించి. అంతా నవ్వేరు. సీతాపతిరావు పుస్తకం మూసివేస్తూ, ఆపక్కనే కూర్చున్న సుశీలను చూచి, "పేకాటకి పిలుస్తున్నారు; వస్తావా, ఒక్కఘడియ అక్కడే కూచుందాం" అన్నాడు. అలాపిలవడం సుశీలకు కొద్దిగా విస్మయం, సిగ్గూకూడా కలిగించింది. ఇద్దరూ లేచివెళ్లారు. మధ్యాహ్నం మూడున్నరవరకూ పేకాట సందడిగా సాగింది.

తరువాత కాఫీలూ అవీ పుచ్చుకొని, గ్రూప్ ఫోటోకని అంతా తయారవడం మొదలుపెట్టారు. సీతాపతిరావు దుస్తులు వేసుకొని కూర్చోబోతూండగా ప్రసాదరావు వచ్చి, "ఫోటోగ్రాఫరు వచ్చేలోపుగా రమణ తన కెమెరాతో మన గాంగ్ కో ఫోటో తీసాట్ట. ఇందిరా, కమలా, మూర్తీ, అంతా కూచున్నారు. పద, పద, మరి ఆలస్యం చెయ్యకు; గోపాలరావేడీ?" అంటూ తొందరగా వెళ్ళిపోయాడు. అప్పుడు సుశీలకూడా ముస్తాబై హాల్లోనే కూర్చొనివుంది. సీతాపతిరావు "రా సుశీలా, రమణ మన జట్టుకో గ్రూప్ ఫోటో తీస్తాట్ట" అని సాదరంగా పిలిచాడు. సుశీల మొహమాటపడటం చూచి, చనువుగా లెమ్మని బలవంతం పెట్టాడు. బెట్టుసరివలె వుంటుందని కాబోలు, సుశీల కూడా లేచి సీతాపతిరావుతో కిందకి వెళ్ళింది.

రమణారావు పై బృందానికి రెండు మూడు తీరుల్లో గ్రూప్ ఫోటోలు తీసేటప్పటికి, ఫోటోగ్రాఫరు కూడా పెద్ద కెమేరా పట్టుకుని వచ్చాడు. పెళ్ళివారందరికీ కలిపి ఫోటో తీయడం అయేటప్పటికి నాలుగున్నర కావచ్చింది.

అది అయాక యిహ ఆనాటి ఆఖరు కార్యక్రమం—ఆ వూరికి నాలుగుమైళ్ళ దూరంలో గుట్టమీద వేంచేసి వున్న వేణుగోపాలస్వామి వారి ఆలయానికి దర్శనార్థం వెళ్లడం. ఆ వూళ్ళో వివాహమవగానే నూతన దంపతులు స్వామివారినీ, కొండమీదనే వెలసి వున్న గౌరీదేవినీ, నందీశ్వరుణ్ణీ దర్శించి, పూజారాధన చేసి రావడం రివాజు. ఆలయానికి వెళ్లడంకోసం కుదిర్చిన బస్సుకూడా వచ్చింది. వధూవరులతో కలిసి పాతిక ముప్ఫయిమంది బయలుదేరారు.

దేవదర్శనం చేసి వచ్చేస్తున్నప్పుడు స్టీరింగు సీటు నానుకొని వున్న రెండువరసలోనూ మనయువ బృందము చేరి "ఇది మాకురిజర్వుడు" అని హాస్యంగానే అంటూ, నూతన వధూవరులతో సహా సర్దుకు కూర్చొసాగేరు. సుశీల వాళ్లమ్మ వాళ్ళతో వెనకవరసలో కూర్చుంది. సీతాపతిరావు బస్సెక్కుతూ వెనకవరసలో చోటుండడం గమనించి, అక్కడే కూర్చున్నాడు.

"ఇక్కడింకా చోటుంది రారా, సీతాపతీ" అని ముందువరసల్లోని అతని తోడివారు హెచ్చరిస్తూ పిలిచారు.

"ఇక్కడా వుందిలే" అనేశాడు, నవ్వుతూ, సీతాపతి.

రాత్రి భోజనాలయాక, పెళ్లికూతురూ, పెళ్లికొడుకూ పాటలు పాడాలని కుర్రాళ్లలో ఒకరు ప్రతిపాదించారు. అవునంటే అవునంటూ, అంతా మేడమీద హాల్లో హాజరు అయారు. పెళ్లికూతురు వీణ బాగా వాయిస్తుంది; పెళ్లికొడుకు మటుకూ తనకేం పాడటం రాలేదనేసరికీ, రమణారావు "పోనీ, అంత పాడడానికి మొహమాటమైతే పెళ్లికూతురు పాడుతూంటే పక్కతాళమేనా వెయ్యి" అని ఛలోక్తి విసిరాడు. అంతా నవ్వుకున్నారు.

పెళ్లికూతురు వీణవాయిస్తూ రెండు మూడు కీర్తనలు పాడింది; పెళ్లికొడుకు చేతకూడా మొహమాటపెట్టి ఒక పాట పాడించారు; అపస్వరం లేకుండానే ఓ భావగీతం ఆలాపించాడు. తరువాత పాట ఏ మాత్రం వచ్చిన వారున్నా ఒక్క కీర్తనైనా పాడకుండా ఎవరినీ విడిచి పెటలేదు. ఇందిర ఆధునిక ఫక్కీలో బాగా పాడింది; మరోగీతంకూడా పాడమని తోడియువ బృందమంతా బలవంతపెట్టి పాడించారు.

"సుశీల పాడదా ఏమిటి?" అని ఎవరో పెద్దవాళ్లన్నారు. "వెనక దాగుంటావేం; ముందుకురా" అన్నాడు నవ్వుతూ, హెచ్చరికగా సీతాపతిరావు.

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ టానిక్
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్,
మదరాసు-17.

"అవును; అంత మొహమాట మేమిటె? ఒక్క కీర్తన పాడవే" అంది సుశీల పెత్తలి.

సుశీలకూడా చక్కగా పాడింది. రమణా రావు ఫ్లూట్ వాయిద్యం, ఆ వాయిద్యంతో కలిసి సీతాపతి జానపద గేయాలు పాడటం కూడా అయి కార్యక్రమం పూర్తి అయేసరికి పన్నెండు గంటలు దాటింది. మెత్తం మీద పాలొన్నవారంతా విన సొంపుగానే పాడారు; కాలక్షేపం సందడిగానూ, సరదాగానూ జరిగింది.

మర్నాడు ప్రయాణం అయేవారే చాలా మటుకు కనుక, ఈ ఒక్కరోజూ అంతా అందులో సమీపబంధువులవడాన్ని, చాలా చనువుగా, కులాసాగా గడిపేశారు. రాత్రి వేళ దాటడాన్ని, త్వరత్వరగా ఒక్కొక్కరూ పక్కలు సర్దుకుని నిద్రపోసాగేరు సీతాపతిరావుకు మటుకు చాలాసేపటివరకూ నిద్రపట లేదు.

అంతిమందీ గాఢనిద్రల్లో వున్నారు. చంద్రుడు దూరాన్ని, వెన్నెలతో పుల్లొంచి ఉదయిస్తున్నాడు. చాలా ప్రశాంతంగా వుంది. సీతాపతిరావుకు ఈ ఒకటి రెండు రోజుల్లోనూ జరిగిన చిన్న చిన్న సంఘటన లన్నీ ఒకదాని వెనుక నొకటి జ్ఞప్తికి రాసాగాయి. వాటి సాముదాయిక ప్రభావం అతనిమీద బాగా కనిపించసాగింది. ఇందిరా సుశీలా సమానవయాయికి చెందిన సమీపబంధువులే, తమందరికీ; ఎందుచేత తోడివారంతా యిందిరనే ప్రత్యేకంగా మెప్పించడానికి ప్రయత్నిస్తున్నట్టు ప్రవర్తించడం జరిగింది? ఇందిర అందంగా, వాజూకుగా, ఆకర్షణీయంగా వుంటుంది; కాలేజీలో చదువుతున్నది నిజమే. సుశీల మాత్రం రమణీయం గానూ, వాజూకుగానూ లేదూ? బాగానే చదువుకో లేదా? పాటలో కాని, సరళ సంభాషణలో కాని సుశీల ఇందిరకేమీ తీసిపోదే. కాస్త మెలకన్ను తప్ప ఆమెకున్న కొరత ఏమిటి? అసలు మెల కన్నేమిటి? కాస్త పిరి మెలతిప్పు! ఇంతకీ కన్ను కొంచెం మెల్ల అయి లేమటుకు వచ్చిన లోటేమిటి? పేకాటకి కాని, రమణ తీసిన గ్రూప్ ఫోటోకు గాని, బస్సులో యీడు వారంతా కలిసి కూర్చున్నప్పుడు కాని, ఇందిరనూ, తమ జతవారినీ, తననూ ఆహ్వానించి నట్టు సుశీలనెవరూ చనువుగా పిలవ లేదేమీ?

ప్రసాద్, రమణా, మూర్తీ, యిందిరా, కమలా, గోపాల్ అంతా సరదా అయిన వారూ, సౌమ్య స్వభావులూ, మంచి సంస్కారంగలవారున్నూ. బంధుస్నేహ వర్గములోని వారెవరిపట్ల కాని ఉద్దేశపూర్వకముగా పక్షపాతదృష్టితో ప్రవర్తించడము కాని, అంతరభేదమంతగా పాటించడము కాని, నిరాదరణ చూపడము కాని వారి స్వభావము కాదే. అసలీ విషయమే వారెవరికీ తనకువలె తట్టినట్టు కనిపించదు.

ఇటువంటి స్వల్ప విషయాలలో వారి ప్రవర్తన గూర్చి సూక్ష్మపరీక్ష చెయ్యడం ఆలోచించడం అంటేనే వెగటనిపించింది సీతాపతికి. ఇంతకూ తను మాత్రం ఏం చేశాడు? చిన్న పాటకచేరీకి తనని పిలవడానికి మేడ మీదకు ప్రసాద్ వచ్చినప్పుడు తనూ తొందరగా వెళ్ళిపోయాడే కాని,


## మీరిది డూమెక్సు అన్నారా?



డూమెక్స్ బేబి సోపుతో స్నానము చేయునప్పుడు మీ బిడ్డ ఆనంద పరవశ చేష్టలకు మీరు ఆశ్చర్యపడి, సంతుష్టి జెందుదురు. ఏడ్పులిదులు చిరునవ్వులు బయల్పడును—ఎందుచేతననగా డూమెక్స్ మృదువైన చర్మములకున్ను వళి కన్నులకున్ను సౌమ్యమైనది మరియు కోమలమైనది. డూమెక్స్ వాడుట ప్రారంభించండి. ఇది లేత గులాబీ మరియు నీలం రంగుల రేపర్లోనున్న లేత గులాబీ సబ్బు.


**డూమెక్స్ బేబి సోప్**

బిడ్డల చర్మమునకు శ్రేష్ఠమైనది




డూమెక్స్ ప్రైవేట్ లిమిటెడ్.,
వేవెర్ హౌస్, బెల్లార్డ్ ఎస్టేట్,
బొంబాయి—1.

ఆకర్షణీయమైన బహుమతి వివరాలు యిష్టం లేదా? అయితే 1958 నవంబరు 30 వ తేదీలోగా పోస్టుఖర్చులక్రింద 50 నయాపైసలు మాత్రం పంపండి.



నా డు, నే డు

# ★ మెల్లకంటిపిల్ల ★

మరోసారి చనువుగా రమ్మని సుశీలను పిలిచాడా? మీదు మిక్కిలి బొమ్మల పత్రిక నిచ్చాడు తెలివి తక్కువగా! పొద్దున్న కాఫీ తెచ్చినప్పుడు కాంతమ్మత్తయ్య ప్రస్తావనలో సుశీలను గుర్తుపట్టినప్పటినుంచీ అతని మనసు కొద్దిగా బాధిస్తూ నేవుంది. సున్నితమైన మనసుకల వాడైన సీతాపతి కొంతవరకూ అనవసరంగానే కలవరపడసాగేడు.

నిద్రపోయేముందు రాజాకుండు, మంచినీళ్ల కూజా ఎక్కడుందో చూశాకుని దీపం స్విచ్ వేశాడు. వరండాలో ఓవార బల్లమీద కూజా, గ్లాసూ చూచి, కొంచెం చల్లని తీర్థం పుచ్చుకొని గదిలోనికి యాదాలాపంగా చూచాడు. వరండాలోని దీపపు కాంతి సరిగా కాంతమ్మత్తయ్య మీదనూ, పక్కనే పడుకుని నిద్రపోతున్న సుశీలమీదనూ పడుతూంది. కాంతి మీద పడితే నిద్ర భంగమవుతుందేమోనని తొందరగా దీపం ఆర్పేముందు, అప్రయత్నంగా, సుశీలవేపు చూచాడు. చాలా ఆరోగ్యంగానూ, లావణ్యంగానూ వున్నట్టనిపించింది. ఆమె చెక్కిళ్ళు ఎంత నున్నగా వున్నాయి! వాటిమీద పడిన కుంతలములు జారిపోతున్నట్టనిపించింది. తలవని తలంపుగా సుశీల తిన దృష్టినింతగా ఆకర్షించడానికి విస్మయపడ్డాడు. ఆమె కంఠస్వరంలోనూ, సాంగత్యంలోనూ ఎంత మార్దవం వుంది! ఆమెలో ఎంత వినయం, సుహృద్భావం ప్రతిఫలిస్తుంది!

ఎంత ప్రయత్నించినా సీతాపతిరావుకు నిద్ర రాలేదు. వెనుకటిసంగతు లేవో జ్ఞాపకం రాసాగాయి: బాగా చిన్నప్పుడోసారి వాళ్ళమ్మతో సుశీలావాళ్ళింటికి వెళ్ళాడు. సీతాపతిరావు తల్లి ఎనిమిది తొమ్మిదేళ్ళ సుశీల చేతిలో మిఠాయిపొట్లం పెట్టింది. సుశీల అది సరిగా మూడు భాగాలుచేసి తనకూ, వాళ్ళతోనే కలిసి ఆడుకుంటూండే సుశీలవాళ్ళింట్లోని పనిమనిషిపిల్ల, చిలకకూ కూడా సమానంగా పంచియిచ్చింది. సుశీల స్వభావం అప్పటికీ యిప్పటికీ ఒక్కలాగేవుంది. తనని చూచి యితరులు మెచ్చుకోవాలని తాపత్రయంకాని, ఎవరియందు ఈర్ష్య, అసూయ కాని సుశీలకు ఎప్పుడూ లేవు; ఒకరి సానుభూతిసైనా అట్టే అపేక్షించిన ట్లెన్నడూ కనపడలేదు. తన నెవరేనా నిర్లక్ష్యంగా చూచినా ఏమంత నొచ్చుకు నేటట్టుగా కూడా ఎప్పుడూ కనిపించలేదు.

ఆమధ్య, సుశీలను కాసులోని కొంటెవారెవరో ఏకాక్షి అనో, ఏకతార అనో హేళన చేసినట్లు తాను విన్నవిషయం తటాలున సీతాపతిరావుకు గుర్తుకొచ్చింది. అందుచేతనే కాలేజీలో చదవడంమాని బి. ఏ. కి ప్రయివేటుగా వెడతానంటూందేమో! కాని, సుశీల అటి వెటకారాలనట్టే పట్టించుకునే రకపు మనిషి కాదే? ఆమెలో చపుకబాకులక్షణమన్నది లేదు, నిరాడంబరత్వంతో పాటు ఓ విధంగా సహజసిద్ధమైన హుందాతనము కూడా వుంది. ప్రశాంతమైన ఆమె ఆత్మవిశ్వాసమూ, సౌశీల్యమూ, అతనికి బాగా తెలిసిరాకుండానే గాఢంగా ఆకర్షింపసాగినవి. సౌమ్యతా, ఆదరణా, ఆకర్షణా కేవలం అందం మీదేనా ఆధారపడి వుంటాయి? ఒక విధమైన పొందికా, సౌజన్యమూ వుంటేనేకదా నిజంగా అందం రాణించేది? ఏవేవో అస్పష్టమైన భావాల అందోళనలో సీతాపతికి నిద్రపట్టింది...

పై సంఘటనలు జరిగి అయిదేళ్లు కావనూంది. నాలుగేళ్ళ కిందటే సీతాపతి వివాహం జరిగింది. ఆ వివాహం అంతమందికీ, ముఖ్యంగా అతని స్నేహితులకు, చాలా ఆశ్చర్యం కలిగించింది. ఎందుచేతనంటే ఇందిరకూ సీతాపతిరావుకూ వివాహం తప్పక జరుగుతుందనే కావలసిన వారంతా అనుకునే వారు. ఈడూ జోడూ, చదువూ, అన్నీ బాగా కుదిరాయని అంతా సంతోషించే వారు.

తలిదండ్రులకు యిందిర ఏకసంతానం, తండ్రి మంచి పేరూ, హోదాగల ఉద్యోగం కూడాగల సంపన్న గృహస్థు. ఇక సీతాపతిరావుకు, ఆడపిల్లల తలిదండ్రులెవరైనా అల్లుడుగా కోరదగిన లక్షణాలన్నీ వున్నాయి. ఉభయ కుటుంబాలూ, గౌరవం, సత్సంప్రదాయం కలవే. పైగా సీతాపతీ, ఇందిరా, ప్రత్యేక ప్రేమభావము లేకపోయినా, అన్యోన్యంగానే ఎప్పుడూ-యిప్పటికి కూడా-వుంటూవచ్చారు అందుచేత ఇందిరా ప్రసాగులకూ, సుశీలా సీతాపతులకూ వివాహం జరగడం ఆశ్చర్యమే కలిగించింది. అయితే పై సంబంధాలూ వాంఛింపదగ్గవే. అంతా హాయిగానే వున్నారు.

ప్రసాదరావు ఐ. ఏ. యస్. కు సెలెక్టయి

(16 వ పేజీచూడండి)



"హోలి"
చిత్రకారుడు : కళ్యాణ ప్రసాద్ శర్మ—విజయనగరము.

# మెల్లకంటి పిల్ల

(12-వ పేజీ తరువాయి)

ప్రస్తుతం ఢిల్లీ సెక్రెటేరియటులో మంచి ఉద్యోగంలో వున్నాడు. చిన్న కారూ, చక్కని బంగాళా, అన్ని హంగులూ వున్నాయి. ప్రసాదరావు తన భార్యంటే గర్వపడతాడు. ఇందిర కేకొరతా లేదు.


సీతాపతి ఓ ఉత్తరాది విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడుగా చేరాడు. అతనిదీ భవిష్యత్ కనుగుణ్యమైన మంచి ఉద్యోగమే. సుశీల బి. ఏ. పూర్తి చెయ్యలేదు.

ఈ మధ్యనే ఏదో కమిటీ మీటింగు సందర్భంలో సీతాపతి ఢిల్లీవచ్చాడు. అతనితో సుశీలకూడా వచ్చింది. అనుకోకుండా ఓ విందులో వారిద్దరూ ఇందిరా ప్రసాదులను కలుసుకున్నారు. ఆ రెండవరోజే సీతాపతి తావు వెళ్ళిపోవలసి వుంది. పనితొందరలో ప్రసాదరావుగారింటికి వెళ్ళడానికి వీలు కలగలేదు. ఒక్కరోజైనా వారింటికి వచ్చి వుండమని ఇందిరా ప్రసాదరావూ, యిద్దరూ కూడా, సుశీలనూ సీతాపతినీ చాలా ఆప్యాయంగా బలవంతపెట్టారు. కాని సీతాపతికి సెలవులేని కారణాన్ని వీలుపడింది కాదు.

ఆ విందులో హెచ్చుమంది ఆహూతులు లేరు, ప్రసాదరావు పనిచేస్తున్న శాఖ కార్యదర్శి, ఆస్ట్రేలియాకు డెలిగేట్ గా వెళ్తున్న ఒక ఆంధ్రుడూకూడా ఆహుతుల్లో వున్నారు. ప్రసాదరావు అంతసేపూ వారిద్దరితోనే ప్రధానంగా సంభాషణ సాగించాడు. సీతాపతిరావుకూడా సరదాగా వారి సంభాషణలో పాల్గొన్నాడు. మధ్యమధ్యని చనువుగా ఇందిరా, సుశీలంతో మాట్లాడుతూ, కనుక్కుంటూండడం ఇందిరకు చాలా సరదా వేసింది.

విందు అయిన తరువాత పురుషులు, కూర్చొని కొందరూ, యిటూ అటూ నడుస్తూ కొందరూ, అరమరలేకుండా సిగరెటు కాలుస్తూ కాలక్షేపం చేయసాగేరు. ఆపక్క వరండా వేపునుండి హాసన్‌హాన్ పూలవాసన బహు రమణీయంగా వేస్తూంది. ఇందిర లేచి అటు వేపు వెళ్ళింది. వరండా చివరని క్రీనీడలో సీతాపతి, నవ్వుతూ, సుశీలతో "తాంబూలం నాకివ్వకుండానే వేసేసుకున్నావు. నాకు తెచ్చావా మరి!" అంటూవుండడం విన్నది; సుశీలకూడా నవ్వుతూ "వేసుకున్నా రనుకున్నాను; తాంబూలప్పళ్ళెం పూలగుత్తుల వార నుండడాన్ని చూచారో లేదో అని మీ కొకటీ ఇందిర కొకటీకూడా తీసుకున్నానులెండి. ఇదిగో, వేసుకోండి" అని అందివ్వబోగా సీతాపతి, వరాండా వేపు ఎవరూ లేరను కొని, పెదవులతో అందుకోవడమూ చూచింది. సాధారణమైన ఆదృశ్యంలోనే, ఆ పరిసరాల్లో, ఆమెకేదో అనిర్వచనీయమైన సౌమ్యతతో కూడిన లాలిత్యం మనో గోచరమయింది.

ఇందిర ఈర్ష్య, అసూయవంటి వాటి కతీతమైన మంచి మనసుకల అమ్మాయి; కాని, సుశీలా–సీతాపతుల సహజ నిరాడంబరానోన్యతతో తనకూ ప్రసాదరావుకూ గల పరస్పరతను తీలాప్రాయంగా పోల్చుకోకుండా వుండలేకపోయింది. ప్రసాదరావూ సదాశయములూ, సంస్కారమూ కలవాడే; తనపట చాలా అభిమానము చూపుతాడు; కాని...కాని, తనకంటే తన డిగ్రీలకూ, టెన్నిస్ ఆటకూ, అధునికత్వానికీ, మెరుగుదలకూ హెచ్చువిలువనిస్తాడేమో ననిపిసుంది, ఒక్కొక్కప్పుడు తనే మెల్లకంటిదైతే ప్రసాదరావు తనను చూచి యింత మురిసిపోయేవాడా ? మనస్సు కొంచెం చివుక్కుమంది. సుశీల మంచి అదృష్టవంతురాలనుకుంది. ★




పండ్ల రసముతో తయారు చేయుబడిన టానిక్. మిమ్మలను ఆరోగ్యవంతులుగా ఎల్లప్పుడూ కాపాడి ఆనందమును చేకూర్చును. జీర్ణశక్తిని పెంపొందించును. బలమును చేకూర్చును. శరీరం వేడిని తగ్గించును. పిల్లలు, పెద్దలు ప్రతి ఒక్కరు సేవించతగినది.

మధ్యాహ్నంపూట ఎండలలో అలసట చెందినప్పుడు ఒకగ్లాసు ఫ్రూటాల్ సేవించినచో అలసటతీర్చును. భోజనము నకు ముందర సేవించిన జీర్ణశక్తి పెంపొందించును. ప్రతిదినము రాత్రి నిద్రపోవు ముందర సేవించిన ఆరోగ్యమునకు మంచిది.

(1) దీనిని సోడా నీళ్లతో తీసుకొనవచ్చును.

(2) చల్లని పాలతో బాగుగా కలిపి పుచ్చుకొనవచ్చును.

ఒకసారివాడిన దీనియొక్క శ్రేష్ఠత మీకు తెలియగలదు.

తయారుచేయువారు :

ఇండియా క్యానింగ్
యిండస్ట్రీస్ లిమిటెడ్.
విజయవాడ-2.